# దోపిడి

ఓ. రాంబాబు

జనంతో కిటకిటలాడిపోతుంది బస్సు.

పది నిమిషాలయింది. ఇంకా టికెట్ కటింగ్ పూర్తయినట్లులేదు.

"ఎప్పటికి కదులుతుందో ఏమిటో?" చెమట పట్టిన ముఖాన్ని రుమాలుతో ఒత్తుకొని వెనక్కి చూశాను.

ఎవరో ముసలాయనతో ఘర్షణ పడుతున్నాడు కండక్టరు.

"బాబూ, సత్తెపమాన్నకంగా నే నిచ్చింది వంద రూపాయలే బాబూ - నా మాట నమ్మండి. నా కన్యాయం సేయకండి బాబూ." ముసలాయ నంటున్నాడు.

"అదేంటి తాతగారూ, నే నెందు కబద్ధం ఆడతాను? పెద్దతనంకొద్దీ మీరే పొరబడి ఉంటారు. సరిగ్గా గుర్తుకు తెచ్చుకొండీ. మీ రిచ్చింది ఏభై."

"లేదు బాబూ. నాకు బాగా గుర్తు. మా ఆడది మంచాన బడితే, అమ్మకు మందులు కొనమని మా చిన్నో డిచ్చాడు బాబో దాన్ని. ఆడు యెండనక వాననక కష్టపడి పంపాయించిన డబ్బు బాబూ నా మాట నమ్మండి."

"సరే తాత. నాకు నిజంగా ను వ్విచ్చుంటే దీంట్లోనే ఉంటుంది. చూడు. మీరు కూడా చూడండి సార్." పక్కనున్న వాళ్ళందరికీ బాగ్ తెరిచి చూపెట్టాడు.

అన్నీ ఏభై నోట్లే. ముసలాయనకు నోట మాట రాలేదు.

"తాతగారు నేను మంచివాణ్ణి కనక సరిపోయింది. అదే ఇంకెవరైనా అయితే వెంటనే బస్సు దింపేద్దురు." కండక్టరు రైట్ చెప్పాడు.

బస్సు కదిలింది.

'అమ్మయ్య' ఊపిరి పీల్చుకొని, తప్పొప్పులు చర్చించుకుంటున్నారు ప్రయాణికు లంతా.

కండక్టరు పక్కసీటే నాది. వచ్చిన కలెక్షన్ లెక్కపెట్టుకుంటున్నాడు కండక్టరు. చూస్తే మంచివాడిలా ఉన్నాడు. బహుశా ఆ ముసలాయనే అబద్ధం చెబుతున్నాడేమో ! కాని ఆయన విచారం వదనాన్ని చూస్తే అలా అనిపించడంలేదు. వచ్చిన పని మరిచిపోయాను. 'ఎవరు అబద్ధమాడుతున్నారో కనుక్కోవాలి' అనుకున్నాను.

లెక్కింపు పూర్తి చేసుకొని న్యూస్‌పేపర్ చూస్తున్నాడు కండక్టరు. సాయంత్రపు వాతావరణం. చల్లనిగాలి చెంపని స్పృశిస్తోంది. దూరంగా పచ్చని పొలాలు ప్రకృతి అందాన్ని మరింత పెంచుతున్నాయి.

చీకటి పడుతుండగా ఏదో స్టేషన్లో బస్సు ఆగింది.

"టీ తాగే వాళ్ళుంటే కిందకు దిగొచ్చు" చెప్పి చిన్న పాక దగ్గర కెళ్ళాడు కండక్టరు. కొంచెంసేపాగి నేనూ అతని వెనకే వెళ్ళాను. 'టీ' తాగుతూ కబుర్లాడుకుంటున్నారు డ్రైవరూ కండక్టరూ. కొంచెం దూరంలో వెనక్కి తిరిగి నిల్చుని వారి మాటలను జాగ్రత్తగా వినసాగాను.

"ఏంటి రావ్. ఏభై రూపాయల గురించి గొడవపడుతున్నా విందాక. ఏమిటి కథ?"

"ష్... గట్టిగా అనకండి సార్. ఏదో మీ దయవల్ల ఆమాత్రం..." నవ్వుతూ ఇరవై నో టందించాడు డ్రైవర్‌కు.

అతగాడు దాన్ని జేబులో వేసుకొని, పెద్ద జోకేసినట్టు నవ్వుతున్నాడు.

"ఛీ... ఛీ... తోడుదొంగలు. ఎంత మంచివాడిలా మాట్లాడా డిందాకా కండక్టరు?" ఒళ్ళు మండిపోయింది నాకు. ఎవరూ లేకపోతే మీద పడి చంపెయ్యాలన్నంత కోపం వచ్చింది. బలవంతాన అణుచుకొని బస్సెక్కి కూర్చున్నాను.

అయిదు నిమిషాల్లో బండి బయలుదేరింది.

ఆ తరువాత ఎక్కడలేని ఉత్సాహం వచ్చింది కండక్టరుకి.

జోరుగా మాట్లాడేస్తున్నా డందరితో. నాతోనూ మాట్లాడబోయాడు కాని నా మౌనం చూసి ఊరుకున్నాడు. అతగాడి మాటలకు హద్దు లేదు.

సినిమాల నుంచి రాజకీయాల దాకా తెగ వాగేస్తున్నాడు. మధ్య మధ్య అతను వేసే జోకులకి పగలబడి నవ్వుతున్నారు చుట్టూ ఉన్న ప్రయాణీకులంతా.

కాని నాకు అవేమీ వినిపించడంలేదు. నా మననంత అతని కెలా బుద్ధి చెప్పాలన్న ఆలోచనమీదే ఉంది.

సమయం తొమ్మిది దాటుతుండగా వాగి వాగి అలసిపోయి నిద్రమత్తులోకి జారుకుంటున్నారు ఒకరూ ఒకరూ. ఇంకో గంటకు గాని తరువాత స్టేషను రాదు. కండక్టరు బాగ్ పక్కన పెట్టి నిద్రలోకి జారుకున్నాడు.


బస్సు లోపల లైట్లు ఆర్పి ఉన్నాయి. డ్రైవరు కార్యనిర్వాహణ నిమగ్నమై ఉన్నాడు. మెల్లగా జేబులోంచి పెన్ టార్చి లైటు తీసి చుట్టూ చూశాను.


అంతా నిద్రలో జోగుతున్నారు. ఎవరూ చూడటంలేదన్న నిశ్చయానికి వచ్చిన తరువాత మెల్లిగా బాగ్ తెరిచాను.

దాన్నిండా డబ్బే. ఏభై, ఇరవై, పది నోట్లు లెక్కలేనన్ని. వాటి మధ్య రాజాలా టార్చి వెలుగులో కనిపించింది ఒకే ఒక వంద నోటు.


ఇది నిశ్చయంగా ఆ ముసలాయనిదే. నేను చూస్తుండగా ఇంకెవ్వరూ వంద నోటివ్వలేదు. ఇందాకా 'మీల్స్' హాల్ట్‌లో జేబులోంచి తీసి ఇందులో పెట్టుంటాడు కండక్టరు.

నిశ్శబ్దంగా తీసి జేబులో పెట్టుకున్నాను. ఆ ముసలాయన ఎక్కడ దిగుతాడో ఏమో ! దిగగానే వెళ్ళి ఇచ్చెయ్యాలి. మిగిలిన డబ్బు కూడా తీయా



# క్రాంప్టన్ గ్రీవ్స్‌లో మేం ఫేన్లను డిజైను చేసే తీరు యిది గొప్ప కళ్లను రూపొందించే తీరు అది



## బాగా-గాలి-వీచడం కోసం

మా ఫేన్ బ్లేడ్లు ఎంతో విశిష్టంగా, బాగా గాలి వీచేలా చేసేలా మలచబడ్డాయి, దాంతో మరింత బాగా గాలి అందుతుంది మీకు.

బాగా గాలి వీచే ప్రక్రియతో, కళ్ళను కట్టే స్టయిలింగ్‌తో మీకు అనిపించగలిగేటంత పొదుపుతో, సడలని విశ్వసనీయత గల యీ ఫేన్లకి, ఆ తరహాలో గల వేవీ సరితూగలేవిక.

ఇంచుమించు అయిదు దశాబ్దాల్లో వచ్చిన మార్పుల్ని పొందుపరచిన క్రాంప్టన్ గ్రీవ్స్ వారి అనుభవంతో రూపొందించిన ఫేన్లు యివి.

ఎంతో బాగా పని చేసే ఫేన్లు—తరతరాలుగా.

సూపర్ డీలక్స్
ఈ ఫేన్‌కి అయ్యే విద్యుత్తు వినియోగం తక్కువ, వీచే గాలి ఎక్కువ. సాఫీగా, నిశ్శబ్దంగా తిరుగుతుంది. మీరు ఎంచుకోడానికి అయిదు రంగుల్లో దొరుకుతుంది.

ఎప్పుడూ తెప్పని నిర్ణయం

క్రాంప్టన్ గ్రీవ్స్ ఫేన్లు

పనివాడితనంలో వాటికవే సాటి మరి—ఏళ్ళకేళ్ళు నడుస్తాయి మరి

లనిపించినా ఎక్కడో గుండె లోతుల్లోన్న భయం అందుకు సహకరించలేదు.

అరగంట తరువాత బస్సు ఆగింది కాంప్లెక్సులో.

రాత్రి పదవడంతో కాంప్లెక్సులో జనసం ఒకటీ అరా అన్నట్లున్నారు. జేబులోని దొంగ డబ్బు నన్ను నిలువనీయడంలేదు. ఈ ముసలాయ నిక్కడ దిగిపోతే బాగుండు. వెధవది ఒకటే భయంగా ఉంది.

నా అదృష్ట మేంటోగాని అనుకున్నట్లుగా ముసలాయ నక్కడే దిగాడు. ఇంకొక్క క్షణం ఆలస్యం చేయకుండా నేను కూడా దిగాను. ఇద్దరు ముగ్గు రెక్కారు. కండక్టరు బాగ్ తెరుస్తాడు వాళ్ళకి టికె ట్లిచ్చేముందు. ఇప్పుడెలా? కాళ్ళాడలేదు. నా భయం అంత పటాపంచలైపోయింది కొద్దిసేపట్లో. టిక్కె ట్లివ్వకముందే బస్సు కదిలిపోయింది.

'అమ్మయ్య' ఊపిరి పీల్చుకొని చుట్టూ చూశాను. దూరంగా లైటు కిందున్నా డాయన.

"తాతగారూ ! మాట" పిలిచాను.

ఆయన ఆశ్చర్యంగా వెనక్కి తిరిగి చూశారు నావైపు.

"మరేం లేదండి. ఇందాక మీరు ఆ కండక్టరుతో గొడవ పడటం చూశాను. నిజంగా ఆ కండక్టరే మోసం చేశాడు మిమ్మల్ని. వెధవ, వంద నోటు తీసుకొని ఏభై అని బుకాయించాడు. మిమ్మల్ని చూస్తుంటే నా తండ్రిని చూస్తున్నట్లే ఉంది. దయచేసి మీ వందా మీరు తీసుకోండి." ఇవ్వబోయాను.

ఆయన కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యాయి నా చేతిలోని నోటుని చూసి. చిరునవ్వు మెదిలింది పెదవులపై. అంతలోనే - "అది మీ కెక్కడిది బాబూ?" అతనిలో అనుమానం.

"ఎక్కడిదైతే మీకెందుకు తాతా? అదీ..., మీకు చెప్పినా అర్థం కాదుగానీ అది నీదే. ఒక మోసగాడు మీకు అన్యాయం చేశాడు. సాటి మనిషినై ఉండీ ఎదిరించలేకపోవడం ఆత్మద్రోహం కనక, మీ డబ్బు మీ కిచ్చి న్యాయం చేస్తున్నాను. అంతే." వినుగొచ్చింది ఆయన మాటకి.

క్షణం నిశ్శబ్దం.

"సమించు బాబూ ! దానం సేయడానికి తమరు సిద్ధంగా ఉన్నా పట్టడానికి నేను సిద్ధంగా లేను. ఎవడో నన్ను మోసం చేశాడని మీరు అతడి కళ్ళుగప్పి నాకిచ్చి న్యాయం అంటే నే నొప్పుకోను. సూడు బాబూ, మోసానికి మోసం సమాధానం కాకూడదు. నేను మీ యంత సదువుకున్నోణ్ణి కాను. అయినా కాస్తో కూస్తో గేనం ఉన్నవాణ్ణి. నన్ను సమించు బాబూ." దండం పెట్టి వెనుతిరిగి చీకట్లోకి నడుచుకుంటూ వెళ్ళిపోయా డతను వెలుగు నొదిలి.

నా చేతిలోని వంద నోటు జాలిగా చూసింది అతనివైపు. ✱

